रजिस्ट्री सं डी - २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి – 221

|Price : Rs. : 40.00 Paise
మూల్యము : రూ. 40.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं. १<br>No. 1<br>సంఖ్య 1 | नई दिल्ली<br>New Delhi<br>న్యూఢిల్లీ | सोमवार<br>Monday<br>సోమవారము | २३ आगस्ठ , २००४<br>23rd August, 2004<br>23 ఆగస్టు 2004 | ७ निजा स्रावण<br>7 Nija Sravan<br>7 నిజ శ్రావణం | खंण्ड १३<br>Vol. 13<br>సంపుటము 13 |

## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

**New Delhi, 26th August, 2002 / 3rd Sravana 1924 Saka**

**New Delhi, 1st April, 2003 / 30th Phalguna 1925 Saka**

The Translations in Telugu of the following namely :-

(1) The Provisions of the Panchayats (Extension to the Scheduled Areas) Act, 1996 (Act 40 of 1996); (2) The Powers of Attorney Act, 1882 (Act 7 of 1882); (3) The working Journalists (Fixation of Rates of Wages) Act, 1958 (Act 29 of 1958); (4) The Industrial Employment (Standing Orders) Act, 1946 (Act 20 of 1946); (5) The Seeds Act, 1966 (Act 54 of 1966) and (6) The Wild Birds and Animals Protection Act, 1912 (Act 8 of 1912) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) పంచాయతీల నిబంధనల (అనుసూచిత ప్రాంతములకు విస్తరణ) చట్టము, 1996 (1996 లోని 40 వ చట్టము); (2) ముఖ్తార్‌నామా చట్టము, 1882 (1882 లోని 7వ చట్టము); (3) వర్కింగు జర్నలిస్టుల (వేతన రేట్ల నియతీకరణ) చట్టము, 1958 (1958 లోని 29వ చట్టము); (4) పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ ఉత్తరువుల) చట్టము, 1946 (1946 లోని 20వ చట్టము); (5) విత్తనముల చట్టము, 1966 (1966 లోని 54వ చట్టము) మరియు (6) వన్య పక్షులు మరియు జంతువుల సంరక్షణ చట్టము, 1912 (1912 లోని 8వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50 వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు, భావించవలెను.

# పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ ఉత్తరువుల) చట్టము, 1946
## (1946లో 20వ చట్టము)

(23 ఏప్రిల్, 1946)

నియోజకులు వారి క్రింద గల పారిశ్రామిక స్థాపనలలో ఉద్యోగ షరతులను లాంఛనప్రాయంగా నిర్వచింపవలసియుండుటకైన చట్టము

నియోజకులు వారి క్రింద గల పారిశ్రామిక స్థాపనలలో ఉద్యోగ షరతులను తగినంత కచ్చితంగా నిర్వచించవలసియుండుట మరియు సదరు షరతులను వారిచే నియమింపబడిన కార్మికులకు తెలియపరచుట ఉపయుక్తమైనందున:

ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ ఉత్తరువుల) చట్టము, 1946 అని పేర్కొనవచ్చును. సంక్షిప్తనామము, విస్తరణ మరియు వర్తింపు.

(2) ఇది యావద్భారత దేశమునకు వర్తించును.

(3) ఇది, వంద మంది లేక అంతకంటె ఎక్కువ మంది కార్మికులు నియమింపబడిన లేక పూర్వవర్తి పన్నెండు మాసములలో ఏ దినమునందైనను నియమింపబడియుండిన ప్రతియొక పారిశ్రామిక స్థాపనకు వర్తించును:

అయితే, సముచిత ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, అధిసూచనలో నిర్దిష్టపరచిన విధముగా వంద మంది కంటె తక్కువ వ్యక్తులను నియమించు ఏ పారిశ్రామిక స్థాపనకైనను ఈ చట్టము యొక్క నిబంధనలను వర్తింపజేయువలెనను తమ ఉద్దేశ్యమును గురించి రెండు మాసములకు తక్కువ కాకుండా నోటీసు ఇచ్చిన పిదప, అట్లు వర్తింపజేయవచ్చును.

(4) ఈ చట్టములో నున్నదేదియు ఈ క్రింది వాటికి వర్తించదు:-

(i) బొంబాయి పారిశ్రామిక సంబంధముల చట్టము, 1946 (1947లో 11వ బొంబాయి చట్టము) యొక్క VII వ అధ్యాయపు నిబంధనలు వర్తించునట్టి ఏదేని పరిశ్రమ;

(ii) మధ్యప్రదేశ్ పారిశ్రామిక కార్మికుల (స్థాయీ ఉత్తరువుల) చట్టము, 1961 (1961లో 26వ మధ్యప్రదేశ్ చట్టము) యొక్క నిబంధనలు వర్తించునట్టి ఏదేని పారిశ్రామిక స్థాపన:

అయితే, మధ్యప్రదేశ్ పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ ఉత్తరువుల) చట్టము, 1961లో ఏమి ఉన్నప్పటికినీ, ఈ చట్టము యొక్క నిబంధనలు కేంద్ర ప్రభుత్వ నియంత్రణ క్రింద నున్న అన్ని పారిశ్రామిక స్థాపనలకు వర్తించును.

అర్థాన్వయము 2. ఈ చట్టములో, విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,-

(ఎ) "అప్పీలు ప్రాధికారి" అనగా సముచిత ప్రభుత్వముచే రాజపత్రములో అధిసూచన ద్వారా, అందులో నిర్దిష్టపరచినట్టి ప్రాంతములో ఈ చట్టము క్రింద అప్పీలు ప్రాధికారి యొక్క కృత్యములను వినియోగించుటకై నియమింపబడిన ప్రాధికారి అని అర్థము:

అయితే, పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ ఉత్తరువుల) (సవరణ) చట్టము, 1963 ప్రారంభమునకు అవ్యవహితపూర్వము, పారిశ్రామిక న్యాయ స్థానములు లేక ఇతర ప్రాధికారి సమక్షమున పెండింగులోనున్న అప్పీలుకు సంబంధించి, ఆ న్యాయస్థానము లేక ప్రాధికారి, అప్పీలు ప్రాధికారిగా భావించబడ వలెను.

(బి) "సముచిత ప్రభుత్వము" అనగా కేంద్ర ప్రభుత్వము యొక్క లేక రైల్వే పాలన యొక్క నియంత్రణ క్రిందనున్న లేక పెద్ద ఓడరేవు, గని లేక నూనె క్షేత్రములోనున్న పారిశ్రామిక స్థాపనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వమనియు, ఇతర అన్ని సందర్భములలో రాజ్య ప్రభుత్వమనియు అర్థము:

అయితే, ఏదేని పారిశ్రామిక స్థాపన, కేంద్ర ప్రభుత్వ నియంత్రణ క్రింద ఉన్నదా అను ప్రశ్న ఉత్పన్నమైనప్పుడు ఆ ప్రభుత్వము, నియామకుడు లేక కార్మికుడు లేక కార్మిక సంఘము లేక ఇతర కార్మిక ప్రాతినిధ్య నికాయము తనకు నిర్దేశించిన మీదట గాని లేక తనంతతానుగా గాని పక్షకారులకు విన్నవించుకొనుటకు అవకాశమునిచ్చిన మీదట, అట్టి ప్రశ్నను నిర్ణయించవచ్చును మరియు అట్టి నిర్ణయము అంతిమమైనదై యుండును. పక్షకారులు దానికి బద్ధులైయుండవలెను;

(సి) "ధ్రువీకరించు అధికారి" అనగా లేబరు కమీషనరు లేక ప్రాంతీయ లేబరు కమీషనరు అని అర్థము. ఈ పదపరిధియందు ఈ చట్టము క్రింద ధ్రువీకరించు అధికారి యొక్క కృత్యములన్నింటిని లేక వాటిలో వేటినైనను నిర్వర్తించుటకు సముచిత ప్రభుత్వముచే రాజపత్రములో అధిసూచన ద్వారా నియమింపబడిన ఎవరేని ఇతర అధికారి చేరియుండును;

(డి) "నియామకుడు" అనగా తత్సమయమున ఈ చట్టము వర్తించు పారిశ్రామిక స్థాపన యొక్క సొంతదారు అని అర్థము, మరియు ఈ పదపరిధి యందు ఈ క్రింది వారు చేరియుందురు:-

(i) ఫ్యాక్టరీలో, ఫ్యాక్టరీల చట్టము, 1948 యొక్క 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) లోని ఖండము (ఎఫ్) క్రింద ఫ్యాక్టరీ మేనేజరుగా పేర్కొన బడిన ఎవరేని వ్యక్తి;

(ii) భారతదేశములోని ఏదేని ప్రభుత్వము యొక్క ఏదేని శాఖ నియంత్రణ క్రిందనున్న ఏదేని పారిశ్రామిక స్థాపనలో, ఈ విషయమై అట్టి ప్రభుత్వముచే నియమింపబడిన ప్రాధికారి లేక అట్టి ప్రాధికారి ఎవరును నియమింప బడనియెడల, ఆ శాఖాధిపతి;

(iii) ఏదేని ఇతర పారిశ్రామిక స్థాపనలో, సొంతదారునకు పారిశ్రామిక స్థాపన యొక్క పర్యవేక్షణ మరియు నియంత్రణ విషయములలో బాధ్యుడైయున్న ఎవరేని వ్యక్తి;

(ఈ) "పారిశ్రామిక స్థాపన" అనగా--

(i) వేతనముల చెల్లింపు చట్టము, 1936 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (ii)లో నిర్వచింపబడినట్టి పారిశ్రామిక స్థాపన; లేక

(ii) ఫ్యాక్టరీల చట్టము, 1948 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (ఎమ్)లో నిర్వచింపబడినట్టి ఫ్యాక్టరీ; లేక 1948లో 63వ చట్టము.

(iii) భారత రైలు మార్గముల చట్టము, 1890 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (4)లో నిర్వచింపబడినట్టి రైల్వే; లేక 1890లో 9వ చట్టము.

(iv) ఏదేని పారిశ్రామిక స్థాపన యొక్క సొంతదారుతో కాంట్రాక్టును నెరవేర్చు నిమిత్తము కార్మికులను నియమించుకొను వ్యక్తి యొక్క సిబ్బంది--

అని అర్థము;

(ఎఫ్) "విహితపరచిన" అనగా ఈ చట్టము క్రింద సముచిత ప్రభుత్వముచే చేయబడిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(జి) "స్థాయీ ఉత్తరువులు" అనగా అనుసూచిలో పొందుపరచిన విషయములకు సంబంధించిన నియమములు అని అర్థము;

(హెచ్) "కార్మిక సంఘము" అనగా భారత కార్మిక సంఘముల చట్టము, 1926 క్రింద తత్సమయమున రిజిస్టరైన కార్మిక సంఘము అని అర్థము; 1926లో 16వ చట్టము.

(ఐ) "వేతనములు" మరియు "కార్మికుడు" అను పదములు పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండములు (ఆర్ఆర్) మరియు (ఎస్)లలో క్రమముగా వాటికి ఈయబడిన అర్థములనే కలిగియుండును. 1947లో 14వ చట్టము.

3. (1) పారిశ్రామిక స్థాపనకు ఈ చట్టము వర్తింపదగు తేదీ నుండి ఆరు మాసముల లోపల, నియామకుడు తన పారిశ్రామిక స్థాపనలో అవలంబించుటకు తనచే ప్రతిపాదించబడిన ముసాయిదా స్థాయీ ఉత్తరువుల యొక్క ఐదు ప్రతులను ధ్రువీకరణ అధికారికి సమర్పించవలెను. ముసాయిదా స్థాయీ ఉత్తరువుల సమర్పణ.

(2) అట్టి ముసాయిదాలో పారిశ్రామిక స్థాపనకు వర్తించబడు అనుసూచిలో పొందుపరచిన ప్రతి విషయము కొరకు నిబంధన చేయవలెను. మరియు నమూనా స్థాయీ ఉత్తరువులు విహితపరచబడినయెడల, ఆచరణ సాధ్యమైనంత వరకు, అవి అట్టి నమూనాను అనుసరించి ఉండవలెను

(3) ఈ పరిచ్ఛేదము క్రింద సమర్పించిన ముసాయిదా స్థాయీ ఉత్తరువులకు, ఏదేని కార్మిక సంఘము ఉన్నయెడల వారు దేనికి చెందినవారో ఆ కార్మిక

సంఘము పేరుతో సహా ఆ పారిశ్రామిక స్థాపనలో నియమించబడిన కార్మికుల విహిత వివరములను తెలియపరచు వివరణ నొకదానిని జతపరచవలెను.

(4) విహితపరచబడునట్టి షరతులకు లోబడి, ఒకేమాదిరి పారిశ్రామిక స్థాపనలలోని నియామకుల వర్గము వారు ఈ పరిచ్ఛేదము క్రింద స్థాయీ ఉత్తరువుల యొక్క సంయుక్త ముసాయిదాను సమర్పించవచ్చును.

స్థాయీ ఉత్తరువుల ధ్రువీకరణకు షరతులు.

4. ఈ చట్టము క్రింద స్థాయీ ఉత్తరువులను ఈ క్రింది సందర్భములలో ధ్రువీకరించవచ్చును:-

(ఎ) పారిశ్రామిక స్థాపనకు వర్తించెడి, అనుసూచిలో పొందుపరచిన ప్రతి విషయము కొరకు నిబంధన చేసినచో;

(బి) ఇతర విధముగా స్థాయీ ఉత్తరువులు ఈ చట్టము యొక్క నిబంధనల ననుసరించి ఉన్నచో;

మరియు ఏదేని స్థాయీ ఉత్తరువుల యొక్క నిబంధన సముచితమైనదేనా లేక యుక్తమైనదేనా అను దానిపై న్యాయ నిర్ణయము చేయుట ధ్రువీకరణ అధికారి లేక అప్పీలు ప్రాధికారి యొక్క కృత్యమై యుండును.

స్థాయీ ఉత్తరువులను ధ్రువీకరించుట.

5. (1) 3వ పరిచ్ఛేదము క్రింద ముసాయిదా అందిన తరువాత ధ్రువీకరించు అధికారి, ముసాయిదా ప్రతినొకదానిని, కార్మికుల యొక్క కార్మిక సంఘము ఏదేని ఉన్నయెడల ఆ కార్మిక సంఘమునకు లేక కార్మికుల సంఘమేదియు లేనియెడల కార్మికులకు నోటీసు అందిన తేదీ నుండి పదునైదు దినముల లోపల ముసాయిదా స్థాయీ ఉత్తరువులపై కార్మికులు తెలుపగోరు అభ్యంతరములు ఏవేని ఉన్నచో వాటిని, విహితపరచినట్టి రీతిలోను, అట్టి ప్రరూపములోను తనకు సమర్పించవలెనని కోరుచూ నోటీసుతోపాటుగా పంపవలెను.

(2) ధ్రువీకరించు అధికారి, నియామకునికి మరియు కార్మిక సంఘమునకు లేక అట్టి ఇతర కార్మిక ప్రతినిధులకు విహితపరచిన విధముగా విన్నవించుకొనుటకు అవకాశమునిచ్చిన మీదట, ఈ చట్టము క్రింద ముసాయిదా స్థాయీ ఉత్తరువులను ధ్రువీకరించుటకై నియామకుడు సమర్పించిన ముసాయిదాకు ఏదేని మార్పు లేక చేర్పు చేయుట అవసరమా, కాదా అను దానిని నిర్ణయించవలెను, మరియు తదనుసారముగా వ్రాతమూలకమైన ఉత్తరువు చేయవలెను.

(3) అటు పిమ్మట, ధ్రువీకరించు అధికారి, ఉపపరిచ్ఛేదము (2) క్రింద తన ఉత్తరువులో కోరబడిన ఏవేని మార్పులను చేసిన మీదట ఆ ముసాయిదా స్థాయీ ఉత్తరువులను ధ్రువీకరించవలెను. అటు తరువాత ఏడు దినముల లోపల విహితపరచిన రీతిలో అధిప్రమాణీకరించబడిన ధ్రువీకృత స్థాయీ ఉత్తరువుల ప్రతులను మరియు ఉపపరిచ్ఛేదము (2) క్రింద తన ఉత్తరువును, నియామకునికి మరియు కార్మిక సంఘమునకు లేక ఇతర విహితపరచిన కార్మిక ప్రతినిధులకు పంపవలెను.

అప్పీళ్ళు.

6. (1) 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద ధ్రువీకరించు అధికారి ఉత్తరువు వలన వ్యథితుడైన ఎవరేని నియామకుడు, కార్మికుడు, కార్మిక సంఘము

లేక కార్మికుల ఇతర ప్రాతినిధ్య నికాయము, ఆ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద పంపబడిన ప్రతులు అందిన తేదీ నుండి ముప్పది దినముల లోపల అప్పీలు ప్రాధికారికి అప్పీలు చేయవచ్చును. మరియు అంతిమ నిర్ణయము-గల అప్పీలు ప్రాధికారి, వ్రాతమూలకమ్మైన ఉత్తరువు ద్వారా ఆ స్థాయీ ఉత్తరువులను ధ్రువీకరించు అధికారి ధ్రువీకరించిన ప్రరూపములో గాని, లేక ఈ చట్టము క్రింద స్థాయీ ఉత్తరువులను ధ్రువీకరించుట అవసరమని తాను తలచునట్టి మార్పులు లేక చేర్పులు చేయుట ద్వారా సదరు స్థాయీ ఉత్తరువులను సవరించిన మీదట గాని, ఖాయపరచవలెను.

(2) అప్పీలు ప్రాధికారి, ఉపపరిచ్ఛేదము (1) క్రింద తాను చేసిన ఉత్తరువు తేదీ నుండి ఏడు దినముల లోపల వాటి ప్రతులను ధ్రువీకరించు అధికారికి, నియామకునికి మరియు కార్మిక సంఘమునకు లేక ఇతర విహితపరచిన కార్మిక ప్రతినిధులకు, ధ్రువీకరించు అధికారిచే ధ్రువీకరించబడిన స్థాయీ ఉత్తరువులను తాను సవరించకుండా ఖాయపరచిననే తప్ప, తనచే ధ్రువీకరించబడిన విధముగాను మరియు విహితరీతిలో ప్రమాణీకరించబడినట్లుగాను ఆ స్థాయీ ఉత్తరువు ప్రతులను జతపరచి పంపవలెను.

7. 6వ పరిచ్ఛేదము క్రింద అప్పీలు చేసిననే తప్ప, స్థాయీ ఉత్తరువులు, 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద వాటి అధిప్రమాణీకృత ప్రతులను పంపిన తేదీ నుండి ముప్పది దినములు ముగిసిన మీదట, లేక పైన తెలిపిన విధముగా అప్పీలు చేసినయెడల 6వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద అప్పీలు ప్రాధికారి యొక్క ఉత్తరువుల ప్రతులను పంపిన తేదీ నుండి ఏడు దినములు ముగిసిన మీదట అమలులోనికి వచ్చును. స్థాయీ ఉత్తరువులు అమలులోనికి వచ్చు తేదీ.

8. ఈ చట్టము క్రింద అంతిమముగా ధ్రువీకరింపబడిన స్థాయీ ఉత్తరువు లన్నింటి ప్రతినొకదానిని ధ్రువీకరించు అధికారి, విహితపరచిన ప్రరూపములో ఇందు నిమిత్తము ఉంచబడిన రిజిస్టరులో ఫైలు చేయవలెను. ధ్రువీకరించు అధికారి, దాని ప్రతి కొరకు దరఖాస్తు చేయు ఏ వ్యక్తికైనను, విహితపరచిన ఫీజును చెల్లించిన మీదట ఒక ప్రతిని ఈయవలెను. స్థాయీ ఉత్తరువుల రిజిస్టరు.

9. ఈ చట్టము క్రింద అంతిమముగా ధ్రువీకరింపబడిన స్థాయీ ఉత్తరువుల పాఠమును ఆంగ్లములోను మరియు తన కార్మికులలో ఎక్కువ మందికి తెలిసిన భాషలోను, పారిశ్రామిక స్థాపనలోనికి ఎక్కువ మంది కార్మికులు ప్రవేశించు ద్వారము వద్ద ఇందు నిమిత్తము ఉంచబడిన ప్రత్యేక బోర్డులపైన మరియు కార్మికులు పనిచేయు అన్ని శాఖలలోను ప్రముఖముగా కన్పించునట్లు నియామకుడు ప్రదర్శించవలెను. స్థాయీ ఉత్తరువులను ప్రదర్శించుట.

10. (1) ఈ చట్టము క్రింద అంతిమముగా ధ్రువీకరింపబడిన స్థాయీ ఉత్తరువులను, నియామకునికి మరియు కార్మికులకు లేక కార్మిక సంఘము లేక ఇతర కార్మిక ప్రాతినిధ్య నికాయమునకు మధ్య ఒప్పందముతో తప్ప, స్థాయీ ఉత్తరువులు లేక చివరిగా వాటికి చేసిన మార్పులు అమలులోనికి వచ్చిన తేదీ నుండి ఆరు మాసములు ముగియు వరకు, మార్పుకు గురిచేయరాదు. స్థాయీ ఉత్తరువుల కాలవ్యవధి మరియు వాటి మార్పు.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలకు లోబడి, నియామకుడు, లేక కార్మికుడు లేక కార్మిక సంఘము లేక ఇతర కార్మిక ప్రాతినిధ్య నికాయము, స్థాయీ ఉత్తరువులను మార్పు చేయుటకై ధ్రువీకరణ అధికారికి దరఖాస్తు చేయవచ్చును. మరియు అట్టి దరఖాస్తుకు ప్రతిపాదింపబడిన మార్పు యొక్క ఐదు ప్రతులను జతపరచవలెను. మరియు అట్టి మార్పులు నియామకునికి మరియు కార్మికులకు లేక కార్మిక సంఘము లేక ఇతర కార్మిక ప్రాతినిధ్య నికాయమునకు మధ్య ఒప్పందము ద్వారా చేయుటకు ప్రతిపాదించబడినయెడల ఆ ఒప్పందము యొక్క ధ్రువీకృత నకలును దరఖాస్తుతోపాటుగా దాఖలు చేయవలెను.

(3) ఈ చట్టము యొక్క పై నిబంధనలు అవి మొదటి స్థాయీ ఉత్తరువుల ధ్రువీకరణకు సంబంధించి వర్తించునట్లుగానే ఉపపరిచ్ఛేదము (2) క్రింద దరఖాస్తుకు సంబంధించి వర్తించును.

(4) ఉపపరిచ్ఛేదము (2)లో నున్నదేదియు పారిశ్రామిక స్థాపనకు సంబంధించి సముచిత ప్రభుత్వమైనట్టి గుజరాత్ రాజ్య ప్రభుత్వమునకు గాని మహారాష్ట్ర రాజ్య ప్రభుత్వమునకు గాని వర్తించదు.

జీవనభృతికై బత్తెము చెల్లింపు.

10-ఎ. (1) ఎవరేని కార్మికుడు, నియామకునిచే సస్పెండు చేయబడిన యెడల, అతని దుర్వర్తనపై ఫిర్యాదులను గురించి లేక ఆరోపణల గురించి దర్యాప్తు లేక పరిశీలన పెండింగులో నుండగా, నియామకుడు అట్టి కార్మికునికి జీవన భృతికై బత్తెమును—

(ఎ) సస్పెన్షనులోనున్న మొదటి తొంబది దినములకు అట్టి సస్పెండు అయిన తేదీకి అవ్యవహితపూర్వము ఆ కార్మికుడు కలిగియుండెడి వేతనములలో యాబది శాతము రేటు చొప్పున; మరియు

(బి) అట్టి కార్మికునిపై క్రమశిక్షణా చర్యలను పూర్తిచేయుటలో అయిన జాప్యమును ప్రత్యక్షముగా అట్టి కార్మికుని నడవడికి ఆపాదించబడనిదైనచో మిగిలిన సస్పెన్షను కాలావధికి అట్టి వేతనములలో డెబ్బది అయిదు శాతము రేటు చొప్పున—

చెల్లించవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద కార్మికునికి చెల్లింపబడు జీవన భృతికై బత్తెమునకు సంబంధించి ఏదేని వివాదము ఏర్పడినచో, సంబంధిత కార్మికుడు లేక నియామకుడు, అట్టి కార్మికుడు నియమింపబడిన పారిశ్రామిక స్థాపన, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 క్రింద ఏర్పాటైన ఏ కార్మిక న్యాయస్థాన అధికారితాపరిధిలో నున్నదో ఆ న్యాయస్థానమునకు ఆ వివాదమును నిర్దేశించవచ్చును మరియు అట్లు వివాదము ఏ కార్మిక న్యాయస్థానమునకు నిర్దేశించబడినదో ఆ కార్మిక న్యాయస్థానము పక్షకారులకు విన్నవించుకొనుటకు అవకాశమునిచ్చిన మీదట ఆ వివాదమును నిర్ణయించవలెను మరియు అట్టి నిర్ణయము అంతిమమైనదైయుండును. పక్షకారులు దానికి బద్ధులైయుండవలెను.

1947 లోని 14వ చట్టము.

(2) ఈ పరిచ్ఛేదము యొక్క పై నిబంధనలలో ఏమి ఉన్నప్పటికినీ, ఏదేని రాజ్యములో తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద జీవన భృతికై భత్యము చెల్లింపుకు సంబంధించిన నిబంధనలు ఈ పరిచ్ఛేదపు నిబంధనల కంటె ఎక్కువ లాభదాయకమైనయెడల ఆ రాజ్యములో జీవన భృతికై భత్యము చెల్లింపు కొరకు అట్టి ఇతర శాసనము యొక్క నిబంధనలను వర్తింపజేయవలెను.

ధ్రువీకరించు అధికారులు, మరియు అప్పీలు ప్రాధికారులు, సివిలు న్యాయస్థానము యొక్క అధికారములను కలిగియుండుట. 1974 లోని 2వ చట్టము.

11. (1) ప్రతియొక ధ్రువీకరించు అధికారి మరియు అప్పీలు ప్రాధికారి, సాక్ష్యమును స్వీకరించు, ప్రమాణమును చేయించు సాక్షులను హాజరగునట్లు చేయు మరియు దస్తావేజులను ప్రకటీకరించునట్లు తప్పనిసరిగా దాఖలు చేయునట్లు చేయు నిమిత్తము సివిలు న్యాయస్థానము యొక్క అధికారములన్నింటిని కలిగియుందురు. మరియు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 345 మరియు 346వ పరిచ్ఛేదముల అర్థములో సివిలు న్యాయస్థానముగా భావించబడ వలెను.

(2) ధ్రువీకరించు అధికారి లేక అప్పీలు ప్రాధికారిచే జారీచేయబడిన ఏదేని ఉత్తరువులో వ్రాయుటయందు గాని లెక్కలు కట్టుటయందు గాని వచ్చిన పొరపాట్లను లేక అనుదిష్టమైన ప్రమాదము లేక లోపము వలన ఏర్పడిన తప్పులను ఎప్పుడైనను, ఆ అధికారి లేక సందర్భానుసారముగా, ఆ ప్రాధికారి సవరించ వచ్చును.

స్థాయీ ఉత్తరువులకు విరుద్ధమగు వాఙ్మూల సాక్ష్యము స్వీకారయోగ్యము కాకుండుట.

12. ఈ చట్టము క్రింద అంతిమముగా ధ్రువీకరింపబడిన స్థాయీ ఉత్తరువులను ప్రభావము గలిగించునట్లు చేర్చు లేక ఇతర విధముగా మార్పుచెందు లేక విరుద్ధమగు వాఙ్మూల సాక్ష్యమేదియు ఏ న్యాయస్థానములోనూ స్వీకార యోగ్యము కాదు.

నమూనా స్థాయీ ఉత్తరువు తాత్కాలిక వర్తింపు

12-ఎ. 3 నుండి 12 వరకు గల పరిచ్ఛేదములలో ఏమి ఉన్నప్పటికినీ, ఒక పారిశ్రామిక స్థాపనకు ఈ చట్టము వర్తించు తేదీన ప్రారంభమై మరియు ఈ చట్టము క్రింద స్థాయీ ఉత్తరువులు అంతిమముగా ధ్రువీకరింపబడి 7వ పరిచ్ఛేదము క్రింద ఆ పారిశ్రామిక స్థాపనలో అవి అమలులోనికి వచ్చిన తేదీతో అంతమగు కాలావధి వరకు, విహితపరచిన నమూనా స్థాయీ ఉత్తరువులను ఆ స్థాపనలో అనుసరించినట్లు భావించవలెను, మరియు 9వ పరిచ్ఛేదము, 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) మరియు 13-ఎ పరిచ్ఛేదముల యొక్క నిబంధనలు, అట్లు ధ్రువీకరింపబడిన స్థాయీ ఉత్తరువులకు వర్తించునట్లుగానే, అట్టి నమూనా స్థాయీ ఉత్తరువులకు వర్తించును.

శాస్తులు మరియు ప్రక్రియ.

13. (1) 3వ పరిచ్ఛేదములో కోరబడినట్లుగా ముసాయిదా స్థాయీ ఉత్తరువులను సమర్పించుటలో విఫలుడైన లేక 10వ పరిచ్ఛేదము ననుసరించి కాక ఇతర విధముగా తన స్థాయీ ఉత్తరువులను మార్పుచేయు నియామకుడు ఐదు వేల రూపాయల దాకా ఉండగల జరిమానాతోను మరియు కొనసాగుచున్న అపరాధమగు విషయములో, ఆ అపరాధము కొనసాగుచున్న కాలములో మొదటి జరిమానా తరువాత ప్రతి దినమునకు రెండు వందల రూపాయల దాకా ఉండగల తదుపరి జరిమానాతోను శిక్షింపబడును.

(2) తన పారిశ్రామిక స్థాపన కొరకు ఈ చట్టము క్రింద అంతిమముగా ధ్రువీకరింపబడిన స్థాయీ ఉత్తరువులను ఉల్లంఘించుచూ ఏదేని కార్యము జరిపిన నియామకుడు, వంద రూపాయల దాకా ఉండగల జరిమానాతోను, మరియు కొనసాగుచున్న అపరాధమగు విషయములో ఆ అపరాధము కొనసాగుచున్న కాలములో మొదటి జరిమానా తరువాత ప్రతి దినమునకు ఇరువది ఐదు రూపాయల దాకా ఉండగల జరిమానాతోను శిక్షింపబడును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగు అపరాధము కొరకు సముచిత ప్రభుత్వము యొక్క పూర్వ మంజూరీతో తప్ప ఎట్టి అభియోగమును తేరాదు.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని అపరాధమును గూర్చి మహానగర మేజిస్ట్రేటు లేక రెండవ తరగతి న్యాయిక మేజిస్ట్రేటు కంటె క్రింది న్యాయస్థానము ఏదియు విచారణ జరుపరాదు.

స్థాయీ ఉత్తరువుల అర్థాన్వయము, మొదలగునవి

1947లో 14వ చట్టము.

13-ఎ. ఈ చట్టము క్రింద ధ్రువీకరింపబడిన స్థాయీ ఉత్తరువు యొక్క వర్తింపు లేక అర్థాన్వయమును గూర్చి ఏదేని వివాదము ఏర్పడినచో, ఏ నియామకుడైనను లేక ఏ కార్మికుడు లేక కార్మిక సంఘము లేక ఇతర కార్మిక ప్రాతినిధ్య నికాయమైనను దానిని పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 క్రింద ఏర్పాటై అట్టి ప్రొసీడింగుల పరిష్కారమునకై సముచిత ప్రభుత్వముచే రాజపత్రములో అధిసూచన ద్వారా నిర్దిష్టపరచబడిన ఏదేని ఒక కార్మిక న్యాయస్థానమునకు నిర్దేశించవచ్చును, మరియు అట్లు వివాదము నిర్దేశింపబడిన కార్మిక న్యాయ స్థానము పక్షకారులకు విన్నవించుకొనుటకు అవకాశము నిచ్చిన పిమ్మట, ఆ వివాదమును నిర్ణయించవలెను. అట్టి నిర్ణయము అంతిమమైనదై ఉండును. మరియు పక్షకారులు దానికి బద్ధులైయుండవలెను.

కొన్ని పారిశ్రామిక స్థాపనలకు చట్టము వర్తించకుండుట.

13-బి. ఈ చట్టములోనిదేదియు, మౌలిక మరియు అనుబంధ నియమాలు, సివిలు సర్వీసుల (వర్గీకరణ, నియంత్రణ మరియు అప్పీలు) నియమాలు, సివిలు సర్వీసుల (తాత్కాలిక సర్వీసు) నియమాలు, సవరించబడిన సెలవు నియమాలు, సివిలు సర్వీసు రెగ్యులేషన్లు, రక్షణ సర్వీసులోని పౌరుల (వర్గీకరణ, నియంత్రణ మరియు అప్పీలు) నియమాలు లేక భారత రైల్వే స్థాపన కోడు, లేక ఈ విషయములో సముచిత ప్రభుత్వముచే రాజపత్రములో అధిసూచింపబడిన ఏవేని ఇతర నియమాలు లేక రెగ్యులేషన్లు వర్తించెడి వ్యక్తులు అందులో కార్మికులుగా నియమింపబడినంత మేరకు సంబంధించి పారిశ్రామిక స్థాపనకు వర్తించదు.

మినహాయించుటకు అధికారము.

14. సముచిత ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, షరతులతో గాని, షరతులు లేకుండా గాని ఏదేని పారిశ్రామిక స్థాపనను లేక పారిశ్రామిక స్థాపన వర్గమును ఈ చట్టము యొక్క అన్ని లేక ఏవేని నిబంధనల నుండి మినహాయించవచ్చును.

అధికారముల ప్రత్యాయోజనము.

14-ఎ. సముచిత ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, తాను వినియోగించు ఏదేని అధికారమును ఆదేశములో నిర్దిష్టపరచినట్లుగా షరతులు ఏవేని ఉన్నచో, వాటికి లోబడి ఈ క్రింది వారు కూడా వినియోగించుటకు ఆదేశించవచ్చును—

(ఎ) అధిసూచనలో నిర్దిష్టపరచినట్లుగా సముచిత ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వమైనయెడల కేంద్ర ప్రభుత్వమునకు అధీనస్థమైనట్టి అధికారి లేక ప్రాధికారి లేక రాజ్య ప్రభుత్వము లేక రాజ్య ప్రభుత్వమునకు అధీనస్థమైనట్టి అధికారి లేక ప్రాధికారి;

(బి) అధిసూచనలో నిర్దిష్టపరచినట్లుగా సముచిత ప్రభుత్వము రాజ్య ప్రభుత్వమైనయెడల, రాజ్య ప్రభుత్వమునకు అధీనస్థమైనట్టి అధికారి లేక ప్రాధికారి.

15. (1) సముచిత ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ముందుగా ప్రచురించిన మీదట ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకై నియమములను చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకించి, మరియు పై అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండను, అట్టి నియమములు–

(ఎ) అనుసూచిలో చేర్చవలసిన అదనపు విషయములను మరియు ఏదేని అట్టి చేర్పు ననుసరించి ఈ చట్టము క్రింద ధ్రువీకరింపబడిన స్థాయీ ఉత్తరువులను మార్పు చేయుటలో అనుసరించవలసిన ప్రక్రియను విహితపరచవచ్చును;

(బి) ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము నమూనా స్థాయీ ఉత్తరువులను రూపొందించవచ్చును;

(సి) ధ్రువీకరణ అధికారుల మరియు అప్పీలు ప్రాధికారుల ప్రక్రియను విహితపరచవచ్చును;

(డి) స్థాయీ ఉత్తరువుల రిజిస్టరులో నమోదు చేయబడిన స్థాయీ ఉత్తరువుల నకళ్ల కొరకు ఛార్జి చేయదగు ఫీజును విహితపరచవచ్చును;

(ఇ) విహితపరచవలసిన లేక విహితపరచదగు ఏదేని ఇతర విషయము కొరకు నిబంధన చేయవచ్చును:

అయితే, ఖండము (ఎ) క్రింద ఏవేని నియమములను చేయుటకు ముందు సముచిత ప్రభుత్వము, నియామకుల మరియు కార్మికుల ప్రతినిధులతో సంప్రదించవలెను.

(3) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమమును అది చేయబడిన పిమ్మట వీలైనంత త్వరితముగా, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినములు, ఒకే అధివేశనములో గాని రెండు లేక అంతకు ఎక్కువ వెనువెంటనే వచ్చు అధివేశనములలో గాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పబడిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ

నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమము చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగి యుండును లేక సందర్భానుసారముగా, ప్రభావరహితమ్మైయుండును; అయినప్పటికినీ, ఆ నియమమునందలి ఏదేని అట్టి మార్పు గాని, ఆ నియమపు రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేయబడిన దేని యొక్క శాసనమాన్యత కైనను భంగము కలిగించదు.

# అనుసూచి

(పరిచ్ఛేదములు 2 (జి) మరియు 3 (2) చూడుము)

ఈ చట్టము క్రింద స్థాయీ ఉత్తరువులలో నిబంధించవలసిన విషయములు.

1. కార్మికుల వర్గీకరణ: ఉదా: శాశ్వత లేదా తాత్కాలిక అప్రెంటీసులు, ప్రొబేషనర్లు లేదా బదిలీలు;
2. కార్మికులకు కాలావధులు మరియు పనిగంటలు, శెలవు దినములు, జీతము దినములు మరియు వేతనముల రేట్లను తెలియపరచు రీతి;
3. షిఫ్టు పని;
4. హాజరీ మరియు ఆలస్యంగా రావడం.
5. శెలవు మరియు శెలవు దినముల కొరకు పెట్టుకొను ప్రక్రియా షరతులు మరియు వాటిని మంజూరు చేయు ప్రాధికారి.
6. కొన్ని గేట్ల ద్వారా ఆవరణలో ప్రవేశించవలసియుండుట మరియు తనిఖీ చేయబడుట.
7. పారిశ్రామిక స్థాపన విభాగములను మూసివేయుట మరియు తిరిగి తెరచుట మరియు తాత్కాలికముగా పనిని ఆపుచేయుట మరియు అందు వలన ఏర్పడు నియామకుని, కార్మికుల హక్కులు మరియు బాధ్యతలు.
8. ఉద్యోగ సమాప్తి మరియు నియామకుడు మరియు కార్మికులు దానిని గూర్చిన నోటీసును ఇచ్చుట.
9. దుర్వర్తనకు సస్పెన్షను లేదా బర్తరఫు చేయుట, మరియు దుర్వర్తన సంఘటితమగు కార్యములు లేక కార్యలోపములు.
10. నియామకుడు లేదా అతని ఏజంటు లేదా సేవకుల అనుచిత ప్రవర్తన లేక ఆక్రమముగా, బలాత్కారముగ పని చేయించుటపై కార్మికులకు నివారణోపాయములు.

10-ఎ. బొగ్గు గనులలో పారిశ్రామిక స్థాపనలకు సంబంధించి స్థాయీ ఉత్తరువులలో నిబంధించదగు అదనపు విషయములు ఏవనగా—

(1) ప్రమాదము జరిగినపుడు వైద్య సహాయము;

(2) రైలు ప్రయాణ సదుపాయములు;

(3) ఖాళీలను భర్తీచేయు పద్ధతి;

(4) బదిలీలు;

(5) స్థాపన లేదా గని మేనేజరు యొక్క బాధ్యత;

(6) సేవా సర్టిఫికేట్లు;

(7) స్థాయీ ఉత్తర్వుల ప్రదర్శనలు మరియు సరఫరా.

10–బి. పారిశ్రామిక స్థాపనలన్నింటికి సంబంధించిన స్థాయీ ఉత్తరువులలో నిబంధించవదగు అదనపు విషయములు, అవేవనగా,–

(1) సర్వీసు రికార్డు– సర్వీసు కార్డు టోకెను టిక్కట్లు, సర్వీసు ధృవీకరణ, కార్మికుల నివాస చిరునామాలలో మార్పు, మరియు వయస్సు యొక్క రికార్డులకు సంబంధించిన విషయములు;

(2) ఖాయపరచుట;

(3) పదవీ విరమణ వయస్సు;

(4) బదిలీ;

(5) ప్రమాదములు జరిగినపుడు వైద్య సహాయము;

(6) వైద్య పరీక్ష;

(7) గోప్యత;

(8) ప్రత్యేక సర్వీసు;

11. విహితపరచబడు ఏదేని ఇతర విషయము.